ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.17.04.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడంలో CRPF జవాన్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు.
2. బ్రెజిల్‌లో ఈరోజు జరిగే 15వ బ్రిక్స్ వ్యవసాయ మంత్రుల సమావేశానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హాజరవుతారు.
3. దేశంలో రక్షణ రంగం - స్వావలంబన దిశగా ముందుకు సాగుతూ, ప్రపంచంలో రక్షణ ఎగుమతుల సామర్థ్యాన్ని బలోపేతం చేస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.
4. హర్యానా భూ వివాదంలో మనీలాండరింగ్ కు సంబంధించి జరుగుతున్న ధర్యాప్తులో రాబర్ట్ వాద్రాను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఈ రోజు వరుసగా మూడో రోజు ప్రశ్నిస్తోంది.

---------------------

**MP-CRPF FOUNDATION DAY**

2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడంలో CRPF జవాన్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు.

ఈరోజు CRPF 86వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మధ్యప్రదేశ్‌లోని నీముచ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగించారు. దేశాన్ని నక్సల్ రహితంగా మార్చడంలో మన కోబ్రా దళం సైనికులు విశేషంగా శ్రమిస్తున్నారని అన్నారు. నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పం సైనికుల ధైర్యం, బలంతో నెరవేరుతుందని అమిత్ షా అన్నారు. అమరవీరుల త్యాగానికి నివాళులు అర్పిస్తూ అమిత్ షా.. దేశ చరిత్ర రాసినప్పుడు ముందుగా - భద్రతా దళాలు, అమరవీరుల ధైర్యసాహసాలు - సువర్ణాక్షరాలతో లిఖించబడతాయని అన్నారు.

**------------ బైట్ అమిత్ షా ----------**

దేశం పటిష్టంగా సుసంపన్నంగా మారుతోందని, దానిలో CRPF జవాన్లందరి కుటుంబాల సహకారం సాటిలేనిదని మంత్రి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం CRPF సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుందని హోంమంత్రి చెప్పారు. ఈ సందర్భంగా జవాన్లను శౌర్య పురస్కారాలతో సత్కరించారు. షాహిద్ స్థల్ వద్ద అమరవీరులకు నివాళులర్పించి, గౌరవ వందనం స్వీకరించారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్, CRPF డైరెక్టర్ జనరల్ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్ ప్రభృతులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**NSD**

--------------------------

**CHAUHAN-BRICS MEETING**

బ్రెజిల్‌లో ఈరోజు జరిగే 15వ బ్రిక్స్ వ్యవసాయ మంత్రుల సమావేశానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హాజరుతారు. బ్రిక్స్ దేశాల మధ్య

సహకారం, ఆవిష్కరణ, వాణిజ్యం ద్వారా సమ్మిళిత, స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం అనే అంశంపై ఈ సమావేశం దృష్టి సారిస్తుందని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. తన పర్యటన సందర్భంగా శివరాజ్ సింగ్ చౌహాన్... బ్రెజిల్ వ్యవసాయం, పశుసంవర్ధక శాఖ మంత్రి, వ్యవసాయ అభివృద్ధి, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రితో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. బ్రెజిలియన్ వ్యవసాయ వాణిజ్య, నాయకులు, ప్రతినిధులతో కూడా చౌహాన్ చర్చలు జరుపుతారు. సావో పాలోలోని ప్రవాస భారతీయులతో కూడా మంత్రి సమావేశమవుతారు.

**NSD**

--------------------------

**SONOWAL-IMEC**

ఓడరేవులు, మైత్రి వంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల అభివృద్ధితో భారత్ ఆధునిక సముద్ర విప్లవానికి నాంది పలుకుతోందని కేంద్ర ఓడరేవులు, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు. నిన్న న్యూఢిల్లీలో జరిగిన భారత్-మధ్య ప్రాచ్యం-యూరప్ ఆర్థిక కారిడార్ IMEC సమావేశం 2025ను ఉద్దేశించి ప్రసంగిస్తూ మంత్రి... స్థిరమైన, సురక్షితమైన వాణిజ్య మార్గాల ద్వారా భారత్-మధ్యప్రాచ్యం-యూరప్ మధ్య అనుసంధానాన్ని IMEC బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహా-సాగర్ లక్ష్య సాధనలో భాగంగా, ప్రభుత్వం - మౌలిక సదుపాయాలు, ఇంధనం, డేటాను సమగ్రం చేసి మన దేశాన్ని ప్రపంచ సముద్ర శక్తిగా నిలబెట్టిందని అన్నారు.

**------------ బైట్ సోనోవాల్ ----------**

**NSD**

--------------------------

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

--------------------

**REV. RAJNATH- DEFENCE CONCLAVE**

దేశంలో రక్షణ రంగం - స్వావలంబన దిశగా ముందుకు సాగుతూ, ప్రపంచంలో రక్షణ ఎగుమతుల సామర్ధ్యాన్ని బలోపేతం చేస్తోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. రక్షణ రంగానికి సంబంధి ఈ రోజు న్యూఢిల్లీలో జరిగిన ఒక సదస్సులో మాట్లాడుతూ మంత్రి.. రక్షణ రంగం సామర్ధ్యాలను పెంపొందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యతని అన్నారు. సాయుధ దళాల ఆధునీకరణతో పాటు రక్షణ రంగంలో స్వావలంబనపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. రక్షణ రంగంలో స్వావలంబనను మరింత ప్రోత్సహించడానికి మంత్రిత్వ శాఖ 2025 సంవత్సరాన్ని సంస్కరణల సంవత్సరంగా ప్రకటించిందని రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

**NSD**

--------------------------

**PM CHANDRASHEKHAR**

మాజీ ప్రధానమంత్రి దివంగత చంద్రశేఖర్ జయంతి సందర్భంగా ఈ రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు. సామాజిక మాధ్యమ పోస్ట్ లో మోదీ - చంద్రశేఖర్ తన రాజకీయ జీవితంలో నిరంతరం జాతీయ

ప్రయోజనాలకు ప్రాధాన్యతనిచ్చారని పేర్కొన్నారు. సామాజిక సామరస్యం, జాతి నిర్మాణం కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని ప్రధానమంత్రి అన్నారు.

**NSD**

--------------------------

**ED-ROBERT VADRA**

హర్యానా భూ వివాదంలో మనీలాండరింగ్ కు సంబంధించి జరుగుతున్న ధర్యాప్తులో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా భర్త రాబర్ట్ వాద్రాను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ED) ఈ రోజు వరుసగా మూడో రోజు ప్రశ్నిస్తోంది. న్యూఢిల్లీలోని ED కార్యాలయంలో ఆయనను ప్రశ్నిస్తున్నారు. ఈ కేసు వాద్రా కంపెనీ ద్వారా గురుగ్రామ్‌లో భూమి కొనుగోలుకు సంబంధించినది.

**NSD**

--------------------------

**IMD-WEATHER**

రాజస్థాన్, గుజరాత్ లోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు వేడిగాలులు వీస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. కేరళ, మాహే, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడ గుజరాత్‌లోని కొన్ని ప్రాంతాలలో వేడి, తేమతో కూడిన పరిస్థితులు ఉంటాయని ఆ శాఖ పేర్కొంది. బీహార్, అస్సాం, మేఘాలయలోని కొన్ని ప్రాంతాలలో భారీ వర్షాలు కురుస్తాయని, సిక్కిం, జార్ఖండ్, ఒడిశా, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్‌లలో ఉరుములు, మెరుపులతో కూడిన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. కేరళ, మాహే, కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం దక్షిణ కర్ణాటకలో కూడా

ఇలాంటి పరిస్థితులు ఉంటాయని తెలియజేసింది. రాబోయే మూడు రోజుల్లో దేశ వాయువ్య ప్రాంతంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 4 డిగ్రీల సెల్సియస్ కు పెరుగుతాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

--------------------------

**IPL – CRICKET**

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా ఈ రోజు ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగే మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ - సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడతాయి. ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

కాగా నిన్న రాత్రి ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు - రాజస్థాన్ రాయల్స్ పై సూపర్ ఓవర్‌లో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ 188 పరుగులు చేయగా, రాజస్థాన్ కూడా 188 పరుగులు చేసింది. దీంతో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారి తీసింది. సూపర్ ఓవర్‌లో రెండు బంతులు మిగిలి ఉండగానే ఢిల్లీ క్యాపిటల్స్ - రాజస్థాన్ రాయల్స్ పై విజయం సాధించింది. సూపర్ ఓవర్ ద్వారా విజేతను నిర్ణయించడం ఈ సీజన్ లో ఇదే మొదటిసారి.

**NSD**

--------------------------

**JITENDRA- CSIR**

స్వదేశీ పరిజ్ఞానంతో భారత్ అభివృద్ధి చేసిన మొట్టమొదటి హైడ్రోజన్ ఇంధనంతో నడిచే సముద్ర నౌక పట్ల కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల ఉమ్మడి ప్రయత్నాల నుంచి ఉద్భవించిన విజయగాథగా దీనిని అభివర్ణించారు.

**NSD**

--------------------------

**ఎండ్**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి ఒంటి గంటా 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

----------------

**MANOGYAN DP-I**
**17.04.2025**
**PM CHANDRASHEKHAR**

Prime Minister Narendra Modi paid tribute to former Prime Minister Chandrashekhar on his birth anniversary today. In a social media post, Mr Modi wrote, Mr Chandrashekhar always kept national interest paramount in his politics. The Prime Minister added that his efforts for social harmony and nation-building will always be remembered.

**BHANU/1018hrs**

**PARAS MP-I 17.04.2025**

**CHAUHAN-BRICS MEETING**

Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan will attend the 15th BRICS Agriculture Ministers Meeting in Brazil today. The ministry has said in a statement that the meeting will focus on the theme of promoting inclusive and sustainable agriculture through cooperation, innovation, and equitable trade among BRICS nations. During his visit, Mr Chouhan will hold bilateral discussions with Brazil's Minister of Agriculture and Livestock, Carlos Henrique Baqueta Fávaro, as well as the Minister for Agrarian Development and Family Farming, Luiz Paulo Teixeira. He is also expected to engage with key figures from major Brazilian agribusiness companies and representatives of the Brazilian Association of Vegetable Oil

Industries in São Paulo.

In addition to official engagements, the Minister will also participate in a tree plantation drive at the Indian Embassy in Brasília, as part of the Ek Ped Maa Ke Naam initiative. He will also meet with members of the Indian diaspora in São Paulo, recognizing their contributions as cultural ambassadors and their role in strengthening bilateral relations between India and Brazil. <><><>

**AMAN/0759**

**PARAS MP-I 17.04.2025**

**IMD-WEATHER**

The Indian Meteorological Department-IMD has forecast Heat wave at many places with severe Heat wave conditions over Rajasthan and Gujarat today. IMD has also forecast hot and humid conditions at isolated places over Kerala, Mahe, Central Maharashtra, Marathwada and Gujarat.

The met department has forecast heavy rainfall at isolated pockets of Bihar, Assam and Meghalaya. It said that Thundersquall accompanied with lightning, gusty winds are expected over Sikkim, Jharkhand, Odisha, Assam, Meghalaya, Nagaland and Manipur. Similar conditions are expected over Kerala, Mahe, Coastal Andhra Pradesh, Yanam and South Interior Karnataka.

The weather agenncy also said that there will be a gradual rise in maximum temperatures by 2-4 degree celsius over Northwest India during the next three days.

**AMAN/0714**

**MANOGYAN : SAPNA DP-I 17.04.2025**

**MP-CRPF FOUNDATION DAY**

Union Home Minister Amit Shah today reiterated that Naxalism will be completely eradicated from the country by March 31, 2026 and CRPF jawans will play the most important role in this purpose.

Mr Shah was addressing the function organized in Neemuch, Madhya Pradesh today in connection with the 86th Foundation Day of CRPF.

He said that the soldiers of our Cobra Battalion are doing unprecedented work in making the country Naxal-free. He said that the country's resolve to completely get rid of Naxalism will be fulfilled on the strength of your indomitable courage.

Paying homage to the sacrifice of the immortal martyrs of the country, Mr Shah said that when the history of the country will be written, the saga of bravery of the immortal martyrs of the security forces will be written in golden letters first.

Praising the families of all the martyred CRPF jawans, he said that the country is becoming strong and prosperous, the contribution of your family in it is incomparable. Whenever the saga of the security and independence of the country will be written, the contribution of your family will always be remembered in it.

Referring to the role of CRPF in the security of the country, Shri Shah said that whether it is fighting terrorists who spread unrest in the valleys of Kashmir with nefarious intentions, or being deployed to establish peace in the Northeast, CRPF jawans have a huge contribution in all operations. So far 2264 jawans have sacrificed their lives in the defense of the country.

Referring to the efforts of the government towards the welfare of the families of the brave jawans, the Union Home Minister said that under the leadership of Prime Minister Narendra Modi, our government has taken many important steps for the welfare of the CRPF. We have worked to uplift our brave jawans, honour them and provide many facilities to their families.

On this occasion, Mr Shah honoured the jawans with gallantry awards. He paid tribute to the martyrs at the Shahid Sthal and also inspected the parade. Madhya Pradesh Chief Minister Dr. Mohan Yadav and CRPF Director General Gyanendra Pratap Singh also attended the program.

**SANJEEV SHARMA/BOPAL/MAIL/1034HRS**

**.**

**MANOGYAN DP-I**
**17.04.2025**

**REV. RAJNATH- DEFENCE CONCLAVE**

**Defence Minister Rajnath Singh today said India's defence sector is moving ahead on the path of self-reliance and is also strengthening its potential of defence exports in the world.**
Speaking at the inaugural session of Defence Conclave- Force of the Future in New Delhi, he said that the primary focus of the government is to enhance the capabilities of defence sector. He said that Narendra Modi government has focused on self-reliance in the defence sector along with

the modernisation of the armed forces. Mr Singh added that To further promote self-reliance in the defence sector the Ministry has declared the year 2025 as the Year of reforms.

**BYTE- RAJNATH SINGH**
**https://x.com/rajnathsingh/status/1912733343881232534**

The conclave aims to discuss India's evolving defense landscape, focusing on self-reliance, technological advancements, and strategic reforms in the military sector. It also features panel discussions on topics such as defense reforms, indigenous manufacturing, defense exports, and emerging technologies, with participation from high-ranking military officials, government representatives, industry leaders, and innovators.

**<><>AMAN/1153**

**MANOGYAN DP-I**
**17.04.2025**
**ED-ROBERT VADRA**

The Enforcement Directorate (ED) is questioning Robert Vadra, the husband of senior Congress leader Priyanka Gandhi Vadra for the third consecutive day today in connection with a money-laundering probe linked to a land deal in Haryana. He is being questioned at the ED office in New Delhi. The case is related to purchase of a land in Gurugram by Mr. Vadra's company.

**<><>DIPENDRA/1134hrs**

**Sarbananda Sonowal**

Union Minister of Ports, Shipping and Waterways Sarbananda Sonowal has emphasized that with the development of ports, multimodal logistics and digital platforms like MAITRI, India is driving a modern maritime revolution. Addressing the India-Middle East-Europe Economic Corridor (IMEC) Conclave 2025 in New Delhi yesterday, Mr Sonowal highlighted that IMEC is a game-changer in global connectivity.

**[S/B - SONWAL IMEC - 24 SECS ]**

**IPL**

In IPL T20 Cricket, Hosts Mumbai Indians will clash with Sunrisers Hyderabad at Wankhede Stadium this evening. The match will begin at 07:30 PM. Earlier, Delhi Capitals defeated Rajasthan Royals in a thrilling super over at Arun Jaitley Stadium in Delhi last night. Chasing a target of 189 runs set by Delhi Capitals, Rajasthan Royals were restricted to identical score of 188.